# నిలకడగా అచ్చెన్నాయుడు ఆరోగ్యం

- పరామర్శలకు నిరాకరణ
- కాగడాలతో టిడిపి శ్రేణుల నిరసన

**ప్రజాశక్తి-గుంటూరు అర్బన్**

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, టిడిఎల్‌పి ఉపనేత కింజరపు అచ్చెన్నాయుడు ఆరోగ్యం నిలకడగా ఉందని ఆస్పత్రి వైద్యులు ఆదివారం వెల్లడించారు. అచ్చెన్నాయుడుకు బిపి, షుగర్ ఉన్నాయని, ప్రస్తుతం పల్స్‌రేట్ సాధారణంగా ఉందని చెప్పారు. అయన్ను కలిసేందుకు ఎవరినీ అనుమతించలేదు. ఇఎస్‌ఐ మందుల కొనుగోలులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలతో అచ్చెన్నాయుడును ఎసిబి అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. అనారోగ్య కారణాల దృష్ట్యా ఆయనకు చికిత్స అందించాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో జిజిహెచ్‌కు తరలించారు.మరోవైపు టిడిపి నాయకుల అరెస్టులను ఖండిస్తూ ఆ పార్టీ కార్యకర్తలు జిల్లా వ్యాప్తంగా కాగడాలతో నిరసన తెలిపారు. గుంటూరులోని టిడిపి జిల్లా కార్యాలయంలో చేపట్టిన నిరసనలో ఎంపి గల్లా జయదేవ్, ఎమ్మెల్సీ ఎఎస్.రామకృష్ణ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**టిడిపి నేతలు బెదిరిస్తున్నారని ధర్నా**

కోవిడ్ నిబంధనలను చంద్రబాబు ఉల్లంఘించారని స్థానిక కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తనను టిడిపి నాయకులు బెదిరిస్తున్నారని సీనియర్ న్యాయవాది గేరా సుబ్బారావు లాడ్జీ లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నాకు దిగారు. ధర్నాలో న్యాయవాదులు పోకల వెంకటేశ్వర్లు, పచ్చల అనిల్, బోడపాటి కిరణ్, బూదాటి సాగర్, పచ్చల కుమార్‌రాజా, వేముల ప్రసాద్, కుమార్ రత్నదాస్ ఉన్నారు.



గుంటూరులోని టిడిపి జిల్లా కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఎంపి జయదేవ్, టిడిపి శ్రేణులు

# 3న దేశవ్యాప్తంగా శాసనోల్లంఘన: గఫూర్

**ప్రజాశక్తి-గుంటూరు**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యాన జులై 3న దేశవ్యాప్తంగా తలపెట్టిన 'శాసనోల్లం ఘన -సహాయ నిరాకరణ' నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్ కోరారు. గుంటూరు బ్రాడీపేట లోని యూనియన్ కార్యాలయంలో ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడారు. కరోనాను సాకుగా తీసుకొని కేంద్రం ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తోందని తెలిపారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి తూట్లు పొడుస్తూ 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. ఇప్పటికే మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కర్నాటక, గుజరాత్ రాష్ట్రాల్లో దీనికి అనుగుణంగా ఉత్తర్వులు విడుదలయ్యాయని తెలిపారు. కేంద్రం ఒక పక్క



స్వావలంబన పేరు చెబుతూనే మరోవైపు పరాధీన విధానాలు అవలంబిస్తోం దని విమర్శించారు. రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో బిల్డింగ్‌సెస్ సుమారు రూ.వెయ్యి కోట్లు ఉందని, అయినా లాక్‌డౌన్‌తో ఉపాధి కోల్పోయిన బిల్డింగ్ వర్కర్లకు ఇంతవరకూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. ఈ నేపథ్యంలో 8 గంటల పనివిధానం పరిరక్షణకు, లాక్‌డౌన్‌తో ఉపాధి కోల్పోయిన కార్మిక వర్గాన్ని ఆదుకోవాలని చేపట్టే నిరసనల్లో భౌతికదూరం పాటిస్తూ కార్మికవర్గం పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో సిఐటియు తూర్పు గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.లక్ష్మీనారాయణ, కె.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నేతాజి పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ప్రజలంటే లెక్కలేదు : సజ్జల

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

చంద్రబాబునాయుడుకు ప్రజల ప్రాణాల కంటే పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. విశాఖపట్టణంలో యల్‌జి పరిశ్రమలో జరిగిన గ్యాస్ ప్రమాదంలో ప్రజలు చనిపోతే కనీసం పరామర్శించేందుకు కూడా చంద్రబాబు పోలేదని ట్విట్టర్‌లో విమర్శించారు. తెలుగుదేశం నాయకుడు అచ్చెంనాయుడు అవినీతి కేసులో అరెస్ట్ అయితే ఆఘమేఘాల మీద కారులో రోడ్డుపై విజయవాడకు చేరుకున్నారని, ఇదేనా చంద్రబాబుకు ప్రజలపై వుండే చిత్తశుద్ధి అని ప్రశ్నించారు.

## ముగ్గురు విద్యార్థినుల ఆత్మహత్య

**ప్రజాశక్తి-మద్దిపాడు/పామూరు / పిడుగురాళ్ల**

ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయామని మనస్తాపంతో ఇద్దరు, చదువుకోవడంలేదని తండ్రి మందలించడంతో డిగ్రీ విద్యార్థిని ఆదివారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలతో ఆయా కుటుంబాలలో విషాదచాయలు అలుముకున్నాయి. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల మండలం జూలకల్లు గ్రామానికి చెందిన భీమవరపు స్నేహలత (17) గుంటూరు నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదివింది. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం మల్లవరం గ్రామానికి చెందిన బోడిపోగు కీర్తి (17) అద్దంకిలోని ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదివింది. పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించకపోవడంతో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందింది. పామూరు మండలం బొట్లగుండూరు పంచాయతీ పరిధి లోని కొత్తపల్లి గ్రామానికి చెందిన చీమలదిన్నె దేవీప్రసన్న (20) ఒంగోలులోని శారద డిగ్రీ కాలేజీలో అగ్రికల్చర్ బిఎస్‌సి ద్వితీయ సంవత్సరం చదువుతుంది. కరోనా నేపథ్యంలో కళాశాల మూసివేయడంతో ఇంటివద్దే ఉంటోంది. నిరంతరం టివి చూస్తుం డటంతో తండ్రి మాధవరావు చదువు కోమని మందలించాడు. దీంతో మస్తాపానికి గురైన దేవీప్రసన్న ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది.



రాయదుర్గంలో నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

## 'పెట్రో' ధరల పెంపుపై వామపక్షాల నిరసన

**ప్రజాశక్తి-రాయదుర్గం (అనంతపురం)**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలో ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, సిపిఐ రాయ దుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా కరోనాతో ప్రజలు అల్లాడుతుంటే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపడం సరికాదన్నారు. ప్రతి కుటుంబానికి నెలకు రూ.5 వేలు చొప్పున నాలుగు నెలలపాటు ఆర్థిక సాయం అందజేయాలని, మాస్కులు, శానిటైజర్లు సరఫరా చేయాలని, కరోనాతో మతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## సుశాంత్ సింగ్ రాజ్‌పుత్

# బలవన్మరణం

## బాలీవుడ్‌కు షాక్



**బా**లీవుడ్ ఆదివారం షాక్‌కు గురైంది. యువ నటుడు, అందరితోనూ కలుపుగోరుగా ఉండే ప్రతిభావంతుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్(43) ఆత్మహత్య కలవరపాటుకు గురి చేసింది. ఆయన బలవన్మరణానికి పాల్పడ్డారని సుశాంత్ ప్రతినిధి చెప్పినా ఆ వార్త నిజం కాదని, ఎక్కడో పొరపాటు జరిగిందేమో సరిచూసుకోండని బాలీవుడ్ ప్రముఖులంతా కొట్టిపారేశారు. కానీ ఆ వార్తే నిజమని తెలిశాక చిత్రసీమ తేరుకోలేకపోయింది. క్రికెట్ క్రీడాకారుడు ఎంఎస్‌ధోనీ జీవిత కథ ఆధారంగా రూపొందిన 'ఎం.ఎస్.ధోనీ : ది అన్‌టోల్డ్ స్టోరీ' చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో మరింతగా అభిమానులకు దగ్గరయ్యారు సుశాంత్. అందులో ఆయన నటన ఇప్పటికీ మెదులాడుతూనే ఉంటోంది. ఏఐఈఈఈలో ఆలిండియా 7వ ర్యాంక్ సాధించిన ఈ వ్యక్తికి చిన్నప్పటి నుంచీ సినిమాలంటే పిచ్చి. రంగుల లోకం అంటే ప్రేమ. అందుకే ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం మధ్యలోనే చదువు ఆపేసి బుల్లితెరపై అలరించడానికి వచ్చేశారు. సీరియళ్లలో నటిస్తూ తానేంటో నిరూపించుకున్నాడు. 'పవిత్ర రిశ్తా' అనే టీవీ షో ద్వారా పాపులర్ అయిన ఈయన 2013లో 'క్యా పో చే' చిత్రంతో బాలీవుడ్ చిత్రసీమలోకి ప్రవేశించారు. ఇందులో రాజ్‌కుమార్, అమిత్ సధ్, సుశాంత్ సింగ్ ముగ్గురూ కలసి నటించారు. ముగ్గురు చేసే తప్పులపై ఈ చిత్రం రూపొందింది. బాక్సాఫీస్ వద్ద విజయం అందుకుంది. పరిణీతి చోప్రా, వాణీ కపూర్‌తో కలసి 'శుద్ధ్ రొమాన్స్'ను రెండో చిత్రంగా చేశారు. మనీష్ శర్మ దర్శకత్వం వహించారు. సహజీవనంపై తెరకెక్కిన ఈ సినిమా కూడా అలరించింది. అందులో సుశాంత్ నటనకు ప్రశంసలు లభించాయి. రాజ్ కుమార్ హిరానీ దర్శకత్వంలో వచ్చిన 'పీకే' బాక్సాఫీస్ వద్ద కోట్లు కురిపించింది. నీరజ్ పాండే తెరకెక్కించిన ధోనీ బయోపిక్ 'ఎం.ఎస్. ధోనీ : ది అన్‌టోల్డ్ స్టోరీ'లో మహేంద్ర సింగ్‌ధోనీగా మెప్పించాడు. ఆ పాత్రలో జీవించేశాడని సినిమా విడుదలైన తొలిరోజే విశ్లేషకులు ఆకాశాన్నేత్తేశాలా అతను ఫెర్ఫార్మెన్స్ చేశారు. ఈ సినిమా ఆయన కెరీర్‌లో ఓ మైలురాయిగా మిగిలిపోయింది. ధోనీగా ఆయన పెర్ఫార్మెన్స్‌కు ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో ఉత్తమ నటుడుగా నిలిచారు. తర్వాత కృతిసనన్, రాజ్‌పుత్ హీరోహీరోయిన్లుగా ' 'రాబ్తా' చేశారు. ఉత్తరాఖండ్‌లో వరదల నేపథ్యంలో రూపొందిన 'కేదార్‌నాథ్'లో సారా అలీఖాన్‌తో కలసి నటించారు. నితీష్ తివారి దర్శకత్వంలో వచ్చిన 'చిచ్చోరే'లో కూడా భలే మెప్పించాడు.

**ఆత్మహత్యకు కారణాలేమిటి?**

తక్కువ వయసు..అందులో ఎప్పుడూ ఆందోళనకు కూడా గురయ్యేటట్టు కనబడిన నటుడు బలవన్మరణానికి గల కారణాలు ఏమిటన్నదానిపై ముంబయి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శనివారం రాత్రి వరకూ తన స్నేహితులతో కలసే ఉన్నారు సుశాంత్. వారితో కూడా తనకు సంబంధించిన ఎటువంటి సమస్యలనూ పంచుకోలేదు. ఆదివారం ఉదయాన్ని ఆ ఇంటిని శుభ్రం చేసే వ్యక్తి వచ్చారు కానీ నిద్రపోతున్నారని ఆయన గదిని తట్టలేదు. మధ్యాహ్నం కూడా సుశాంత్ గది తలుపులు తెరవకపోవడంతో అనుమానం వచ్చి అతని స్నేహితులకు తెలియజేస్తే వారు తలుపులు బద్దలకొట్టి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మానసిక ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకొని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువడు ఇటువంటి నిర్ణయం తీసుకోవడానికి కారణలేమిటన్న దానిపై ముంబయి పోలీసులు దర్యాప్తు మొదలు పెట్టారు. అనుమానాస్పద మృతిగానే కేసు నమోదు చేశారు. అసలు కారణాల కోసం దర్యాప్తు చేస్తున్నారు. సూసైడ్ నోట్ కూడా ఏదీ దొరకలేదు. ఇటీవలే ఆయన విలాసవంతమైన ఫ్లాట్‌కు మారారు. దానికి రూ.4.5 లక్షల అద్దె చెల్లిస్తున్నారు. ఆయనతో పాటు ఇందులో ముగ్గురు పనివాళ్లు ఉన్నారు. ఉదయమే జ్యూస్ తాగినట్టుగా పోలీసులు నిర్ధరించడంతో ఆదివారమే ఆత్మహత్య చేసుకున్నట్టు తెలుస్తోంది. దానికి ముందు ఓ టీవీ యాక్టర్‌కు ఫోన్ చేశారు కానీ అవతి వ్యక్తి ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు ఆయన తన సోదరితో మాట్లాడినట్టు పోలీసులు చెబుతున్నారు. గత వారమే సుశాంత్ మేనేజర్ దిశా కూడా ఆత్మహత్య చేసుకున్నారు. ఆ కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆరు నెలలుగా ఈయన మానసికంగా ఒత్తిడితో బాధపడుతున్నారని కొందరు చెబుతున్నారు.

**ఆత్మహత్యలు వద్దన్న వ్యక్తే**

సుశాంత్ సింగ్‌రాజ్‌పుత్ చేసినవి 12 చిత్రాలే. అందులోనూ విడుదలైనవి 11 మాత్రమే. కానీ ఆయన హీరోగా చేసిన సినిమాలన్నీ కమర్షియల్ హిట్లే. చేసినవి తక్కువ సినిమాలే అయినా అన్నీ విజయాలే వరించాయి. ఈయన చేసిన 'చిచ్చోరే' చిత్రంలో ఆత్మహత్యే ప్రతి సమస్యకూ పరిష్కారం కాదని ఆ చిత్రం ద్వారా సందేశమిచ్చిన ఈ నటుడే అంతిమంగా అదే పరిష్కారమార్గని భావించి బలవన్మరణానికి తెగించడం బాధించింది.

**ప్రముఖుల నివాళి**

'యువ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ త్వరగా మనల్ని వదిలి వెళ్లిపోయారు. సీరియళ్లు, సినిమాల్లో అద్భుతంగా నటించేవారు. తన అద్భుతన నటనతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. ఆయన మరణవార్త విని షాక్ అయ్యాను. అతని కుటుంబం, అభిమానుల గురించే ఆలోచిస్తున్నా' అని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. 'రాజ్‌పుత్ మరణవార్త విని చాలా బాధేసింది. ఈయన దూరం కావడం చిత్రసీమకు తీరని లోటు' అని కేరళ సీఎం పినరయ్ విజయన్ ట్వీట్ చేశారు. 'నేను షాక్‌కు గురయ్యా..ఇది నిజం కాదు' అని దర్శకుడు అనురాగ్ కశ్యప్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ వార్త వినగానే నిజంగా షాక్ అయ్యా. నాకు మాటలు రావడం లేదు' అని అక్షయ్ కుమార్ 'సుశాంత్ ఇక లేరన్న వార్తతో షాకయ్యా. ఎంతో ఎత్తుకు ఎదగాల్సిన నటుడు ఇంత త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోయాడు' రామ్ చరణ్, 'అద్భుతమైన నటుడు మనల్ని విడిచి వెళ్లియాడు' ఎన్టీఆర్ అన్నారు.

## ఆనంద్‌కు క్వారంటైన్ పూర్తి



**చెన్నై :** జర్మనీ నుంచి భారత్ చేరుకున్న ప్రముఖ చెస్ ఆటగాడు విశ్వనాథన్ ఆనంద్‌కు ఆదివారంతో 14 రోజుల క్వారంటైన్ పూర్తయింది. ఫిబ్రవరిలో బుండెస్లిగా చెస్ సీజన్ కోసం ఆనంద్ జర్మనీ వెళ్లారు. అయితే తరువాత కరోనా వైరస్ కారణంగా అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు చేయడంతో అక్కడే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు మే 30న ఆనంద్ భారత్‌కు చేరుకున్నారు. బెంగళూరులో 7 రోజుల పాటు ఇనిస్టిట్యూషనల్ క్వారంటైన్ పూర్తి చేసుకున్న ఆనంద్ తరువాత చెన్నైలో స్వగృహంలో క్వారంటైన్ పాటించారు. ఆదివారంతో ఆనంద్ క్వారంటైన్ పూర్తికావడంతో భార్య అరుణ, కుమారుడు అఖిల్‌ను కలుసుకున్నారు.

## శిక్షణకు అనుమతించకపోతే రిటైర్మెంట్



**న్యూఢిల్లీ :** స్విమ్మింగ్ పూల్స్‌ను ప్రారం భించి శిక్షణకు అనుమతించకపోతే ఆటకు రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచన చేస్తానని ప్రముఖ స్విమ్మర్ విర్ధవాల్ ఖాడే ఆదివారం ప్రకటించాడు. టోక్యో ఒలింపిక్స్ ముందు ఉన్న నేపథ్యంలో కరోనా లాక్‌డౌన్ నిబంధనల పేరుతో స్విమ్మింగ్ పూల్స్‌ను మూసివేయడం భారత స్విమ్మర్లకు పెద్ద దెబ్బ అని విర్ధవాల్ పేర్కొన్నాడు. థాయిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వంటి దేశాల్లో స్విమ్మింగ్ పూల్స్‌ను ప్రారంభించి అథ్లెట్లను ట్రైనింగ్‌కు అనుమతిం చారని తెలిపాడు. సుమారు 3 నెలల నుంచి భారత్‌లో స్విమ్మర్లు సాధన చేయడంలేదని చెప్పా డు. నిబంధనలు సడలించి మార్కెట్లు, షాపింగ్ మాల్స్, హోటల్స్‌కు అనుమతి ఇచ్చినట్లే స్విమింగ్ పూల్స్‌కు అనుమతి ఇవ్వాలని ఆసియా గేమ్స్‌లో కాంస్య పతక విజేత ఖాడే ప్రభుత్వాన్ని కోరాడు.

# యూత్ ఐకాన్ చేగువేరా



ప్రకాశం జిల్లా ఒంగోలులో నివాళులర్పిస్తున్న డివైఎఫ్‌ఐ నాయకులు

- పలు జిల్లాల్లో నివాళులు

**ప్రజాశక్తి- యంత్రాంగం**

డివైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చేగువేరా 92వ జయంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చేగువేరా యువతకు ఆదర్శమని, యూత్ ఐకాన్ అని పేర్కొన్నారు. ఆయన అందించిన స్ఫూర్తిని యువత ముందుకు తీసుకొనిపోవాలన్నారు. అదే ఆయనకు అర్పించే నిజమైన నివాళని పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ సుందరయ్య భవన్ వద్ద డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చేగువేరా జయంతిని నిర్వహించారు. జిల్లా కేంద్రమైన విజయనగరంలోని ఎల్‌బిజి భవన ంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన చేగువేరా చిత్రపటా నికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో డివైఎఫ్‌ఐ ఆధ్వర్యాన చేగువేరా జయంతిని నిర్వహిం చారు. డివైఎఫ్‌ఐ, కెవిపిఎస్ నాయకులు పాల్గొన్నారు. చీమకుర్తిలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన చెగువేరా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కర్నూలులోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చెగువేరా జయంతి వేడుకలు నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.నిర్మల, ప్రముఖ చరిత్ర అధ్యాపకులు డాక్టర్ బడే సాహెబ్ పాల్గొని మాట్లాడారు. ఎమ్మిగనూరు, ఆలూరు, ఆత్మకూరు, నంద్యాలతో పలు ప్రాంతాల్లో చెగువేరాకు చిత్రపటానికి నివాళులర్పించారు. కృష్ణా జిల్లా జి.కొండూరు మండలం చెరువు మాధవరంలో డివైఎఫ్‌ఐ ఆధ్వర్యాన చెగువేరా జయంతిని నిర్వహించారు. తిరువూరు, బాపులపాడు మండలాల్లోని సిపిఎం కార్యాలయాల్లో చేగువేరా చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు.

LAURUS Labs
Knowledge. Innovation. Excellence
**Laurus Labs Limited**
**CIN: L24239AP2005PLC047518**
**Registered Office:** Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam-531021, Andhra Pradesh,
**Corporate Office:** 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad-500034, Telangana.
**Phone:** +91 40 3980 4333; **Fax:** +91 40 3980 4320, **Email:** secretarial@lauruslabs.com; **Website:** www.lauruslabs.com

**NOTICE FOR THE 15TH ANNUAL GENERAL MEETING OF THE COMPANY**

**NOTICE** is hereby given that **the Fifteenth Annual General Meeting** ("AGM" or "Meeting") of the Members of **M/s. Laurus Labs Limited ("The Company") will be held on Thursday, July 09, 2020 at 03.00 PM (IST) through video conferencing (VC) facility** being provided by National Securities Depositories Limited (NSDL) in compliance with the provisions of the Companies Act, 2013 and rules made thereunder read with the circulars issued by the Ministry of Corporate Affairs (MCA) and the Securities and Exchange Board of India (SEBI) on May 05, 2020 and May 12, 2020 respectively.

Notice of the Meeting setting out the ordinary and special business to be transacted at the Meeting together with the Annual Report of the Company for the Financial Year 2019-20 which inter-alia comprises Audited Standalone and Consolidated Financial Statements for the year ended March 31, 2020, Auditors' and Directors' Reports thereon, Corporate Governance Report etc. have been sent to the members, whose names appear in the Register of members/depositories as at closing hours of business on Friday, June 05, 2020. The said Notice and Annual Report have been sent **by e-mail** to those members who have registered email address with the Company/Depository Participant(s). For those shareholders who have not registered their email IDs yet, may approach their respective Depository Participants and get the email ID registered with them and may also write to **secretarial@lauruslabs.com** with a request to send the notice and annual report by return e-mail and the Company shall respond on the same. The shareholders may refer to the Advertisement published by the Company in the newspapers on 4th June 2020 for further details.

The Notice and Annual Report can also be downloaded from our website: **www.lauruslabs.com.** For inspection of any document pertaining to the items of business to be transacted at the AGM, the shareholders may write an e-mail to **secretarial@lauruslabs.com** and the Company shall respond suitably.

The Company has engaged the services of the National Securities Depositories Limited (NSDL) as the Authorised Agency to provide the facilities for remote e-voting, Video Conferencing (VC) as well as e-voting during the meeting as per the aforesaid circulars.

In compliance with the provisions of Sec.108 of the Companies Act, 2013 read with Rule 20 of the Companies (Management & Administration) Rules, 2014, as amended, and Regulation 44 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, the Company is pleased to provide its members the facility to exercise their right to vote through electronic voting system on the items of business set out in the Notice of the 15th AGM to be held on July 09, 2020. The members may cast their votes using an electronic voting system from a place other than the venue of the Meeting (remote e-voting). The remote e-voting will commence at 09.00 am on July 06, 2020 and will end at 05.00 pm on July 08, 2020. The remote e-voting will not be allowed beyond the aforesaid time and date and the remote e-voting module after 5 pm on July 08, 2020 will be disabled. A person, whose name appears in the Register of Members/Beneficial Owners as on the cut-off date i.e. Friday, July 03, 2020, only shall be entitled to avail the facility of remote e-voting/e-voting during the meeting. The Register of Members and Share Transfer Books of the Company will remain closed from July 03, 2020 to July 09, 2020 (both days inclusive) for the purpose of attending AGM and for payment of dividend.

Any person who becomes member of the Company after dispatch of the Notice of the Meeting and holding shares as of the cut-off date may obtain User ID and password inter alia sending a request at **evoting@nsdl.co.in** or may call NSDL's toll free number 1800-222-990. The detailed procedure for obtaining User ID and password is also provided in the Notice of the meeting which is available on Company's website. If the member is already registered with NSDL for e-voting, he can use his existing User ID and password for casting the vote through remote e-voting.

The members who have cast their vote by remote e-voting may attend the meeting but not be entitled to cast their vote again.

The facility for e-voting during the meeting shall be made available and members attending the Meeting who have not cast their vote(s) by remote e-voting will be able to exercise their right to vote during the Meeting.

The contact details for addressing e-voting queries/grievances are as follows:

National Securities Depositories Limited (NSDL), Toll-free No. **1800-222-990;** E-mail: **evoting@nsdl.co.in.**

By Order of the Board
**For Laurus Labs Limited**
Sd/-
**G. Venkateswar Reddy**
Company Secretary & Compliance Officer

**Place: Hyderabad**
**Date : 13.06.2020**

## రాష్ట్రంలో అవినీతి వెనుక చంద్రబాబు, లోకేష్ హస్తం

- వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు

**ప్రజాశక్తి-మద్దిలపాలెం (విశాఖపట్నం)**

అవినీతిపరులపై ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి యుద్ధం ప్రకటించారని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు అన్నారు. ఆదివారం వైసిపి నగర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టిడిపి హయాంలో జరిగిన ప్రతి అవినీతి వెనుక చంద్రబాబు, లోకేష్ ఉన్నారని ఆరోపించారు. తండ్రీకొడుకులిద్దరూ రాష్ట్ర సంపదను దోచుకున్నారని విమర్శించారు. అవినీతిపై పోరాటం చేస్తున్న ప్రభుత్వానికి రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. అచ్చెన్నాయుడును అరెస్టు చేస్తే బిసిలపై దాడులనీ, జెసి ప్రభాకరరెడ్డిని అరెస్టు చేస్తే రాయలసీమ ఫ్యాక్షన్ అంటున్నారని పేర్కొన్నారు. అచ్చెన్నాయుడు వెనక ఎవరు ఉన్నారో చెప్పాలన్నారు. ఎన్‌టిఆర్ కాలంలో టిడిపి బిసిల పార్టీగా ఉండేదని, చంద్రబాబు హయాంలో డబ్బున్నోళ్ల పార్టీగా మారిందని విమర్శించారు. జెసి ప్రభాకరరెడ్డి చరిత్ర అందరికీ తెలుసని, గతంలో ట్రాన్స్‌పోర్టు అధికారులపై దాడులు చేశారని ఆరోపించారు. అవినీతి రహిత పాలనలో భాగంగానే అవినీతిపరుల పనిపడుతున్నారని చెప్పారు.

## బుట్టాయిగూడెంలో అక్రమంగా నిర్బంధించిన గిరిజనులను విడుదల చేయాలి

- ఎపి పౌరహక్కుల సంఘం డిమాండ్

**ప్రజాశక్తి - అమరావతి బ్యూరో**

బుట్టాయిగూడెం పద్మవారిగూడెంలో గిరిజనులైన చోడెం దుర్గ, బేత కిశోర్‌లను పోలీసులు అక్రమంగా నిర్భంధించారని, వారిని తక్షణమే విడుదల చేయాలని ఎపి పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి సురేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజనుల భూమిపై గిరిజనేతరులు, గిరిజనుల మధ్య గత కొంత కాలంగా వివాదం నడుస్తోందన్నారు. ఈనెల 12న ఉదయం 10 గంటలకు భారీ సంఖ్యలో పోలీసులు ఆర్‌ఎస్ నెంబర్లు 1256,1260/1,2,127/1/2, 1263/2, 1257 నెంబర్లు గల భూమి ప్రాంతానికి చేరుకున్నారని, ఇద్దరు గిరిజనులను అరెస్టు చేశారన్నారు. అదే రోజు రాత్రంతా పోలీస్ స్టేషన్‌లోనే నిర్భంధించారని, ఈనెల 14 సాయంత్రం వరకు వారిని కోర్టులో హాజరుపరచలేదన్నారు. పోలీసుల దాడిలో పలువురికి గాయాలయ్యాయని, అరెస్ట్ చేసిన వారి కుటుంబ సభ్యులకు కూడా సమాచారం కూడా తెలప లేదని సురేష్‌కుమార్ తెలిపారు. పోలీసులు ఈ విషయంలో చట్టవిరుద్ధంగా వ్యవహరించారని, ఇంతవరకు వారిని విడుదల చేయలేదని, తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రాజధానిపై స్పష్టమైన ప్రకటన చేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**ప్రజాశక్తి-గుంటూరు**

అమరావతినే రాజధానిగా కొనసాగిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 180 రోజులుగా రైతులు, కూలీలు, మహిళలు చేస్తున్న దీక్షలకు సంఘీభావంగా ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల జెఎసి ఆధ్వర్యాన నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా రాజధాని పోరాటం ఆగదని, కరోనా నేపథ్యంలోనూ పోరాట రూపాన్ని మార్చి ఇళ్ల నుంచే దీక్షలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజధాని అంశాన్ని అసెంబ్లీలో గళమెత్తి ప్రశ్నించాలన్నారు. దీక్షలను సాయంత్రం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విరమింపజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎఎస్.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పాల్గొన్నారు.